క్లుప్తంగా

మసీదు నిర్మాణానికి విరాళం



ముస్లిం పెద్దలకు విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: మసీదు నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం విరాళం అందజేశారు. ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటించాలని ఎమ్మెల్యే అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని అమీనా అలంగిర్ మసీదు పునర్నిర్మాణానికి మొదటి విడతగా రూ.25లక్షలు మసీదు కమిటీ ప్రతినిధులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆయా వార్డుల కౌన్సిలర్లు, మత పెద్దలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రవీణ్‌కుమార్

పుల్‌కల్(అందోల్): పుల్‌కల్ తహసీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పుల్‌కల్ తహసీల్దార్‌గా పనిచేసిన స్వర్ణలత అందోల్ ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ చేయడంతో ఆమె స్థానంలో జహీరాబాద్ నుంచి ప్రవీణ్‌కుమార్ ఇక్కడికి వచ్చారు.

ఎల్‌ఓసీ అందజేత



బాధితునికి చెక్కు అందజేస్తున్న దృశ్యం

పుల్‌కల్(అందోల్): అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితునికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ రూ.లక్ష చెక్కును మంగళవారం అందజేశారు. చౌటకూరు మండలం వెండికోల్ గ్రామానికి చెందిన యాదిరెడ్డి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధితునికి ఎల్‌ఓసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ డైరెక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఉపాధ్యాయులుగా విద్యార్థులు

ఝరాసంగం(జహీరాబాద్): జీర్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. మంగళవారం పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. విద్యార్థులు శ్రావణి, ధీనా, ప్రభు, చరణ్, షాలిని ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, జగదీశ్, మమత, రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లయ్యకు తెలుగు సాహితీ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న ఎల్లయ్య

జిన్నారం(పటాన్‌చెరు): బొంతపల్లికి చెందిన ఎల్లయ్యకు తెలుగు సాహితీ పురస్కారం అవార్డు దక్కింది. తెలుగు సాహిత్యంలో ఉత్తమ గ్రంథాలకు, తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ పురస్కారాలకు అవార్డులు ప్రకటించింది. ఎల్లయ్య రాసిన సబ్బండ నాదం పుస్తకం సాహితీ పురస్కారానికి ఎంపికైంది. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మాజీ కలెక్టర్ వెంకటేశ్వర రావు ఎల్లయ్య సాహితీ పురస్కారం అవార్డుతో పాటు రూ. 20వేల నగదును అందుకున్నారు.

కంటి వెలుగు సద్వినియోగంచేసుకోవాలి

సదాశివపేట(సంగారెడ్డి): కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగించుకోవాలని కౌన్సిలర్ షేహజాదీబేగం పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 17వ వార్డులో కంటి వెలుగు ప్రారంభించి కంటి పరీక్షలు నిర్వహించారు.

జవాన్ల త్యాగాలు మరువలేనివి



జోగిపేట(అందోల్): కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘం నాయకులు

జోగిపేట(అందోల్): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం, సుల్తాన్ పూర్ జేఎన్టీయూహెచ్ ఫార్మసి కళాశాలలో మంగళవారం పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. అజిత నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీర మరణం పొందిన జవాన్లను స్మరించుకోవాలని, వారి త్యాగాలను గుర్తు చేసుకోవడం బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శోభారాణి, డిప్యూటీ రిజిస్ట్రార్ జి. బాపూజీ, ఫిజికల్ డైరెక్టర్ సునీల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): వీర జవాన్లకు జోగిపేటలో ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ డీబీ నాగభూషణం, బీఆర్ఎస్ నాయకుడు డీ.వీరభద్రారావు, కౌన్సిలర్ దుర్గేష్, మాజీ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీహెచ్.వెంకటేశం, ఫైజల్ పాల్గొన్నారు. ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు వారి ఆత్మకు శాంతి కలగాలని ర్యాలీ నిర్వహించారు.

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలోని బీదర్ క్రాస్ రోడ్డులోని అమర జవాన్ స్మరక చిహ్నం వద్ద హిందూ సంఘాలు, విశ్రాంత ఆర్మీ అధికారులు, యువజన సంఘాల సభ్యులు, శివ స్వాములు, పట్టణ ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జోగిపేట(అందోల్): మండల పరిధిలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తా నుంచి హనుమాన్ చౌరస్తా మీదుగా జరిగింది. మొగులయ్య, రాజు, సంతోష్ పాల్గొన్నారు.



జహీరాబాద్: నివాళులర్పిస్తున్న ఆయా సంఘాల సభ్యులు



నారాయణఖేడ్: నివాళులు అర్పిస్తున్న రిటైర్డ్ మిలటరీ అధికారులు

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లో పారామిలటరీ రిటైర్డ్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో మంగళవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి రాజీవ్‌చౌక్‌లో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ అమరులైన వీర జవాన్ల కుటుంబ సభ్యుల ఆర్థికస్థైర్యం దెబ్బతినకుండా వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి విజయరావు, కార్యదర్శి శ్రీనివాస్, సుధాకర్, వీరయ్య, పీరయ్య, ఇస్మాయిల్, శశిధర్, రవీందర్, రాజు పాల్గొన్నారు.

దుర్మార్గపు పాలనను తరిమికొట్టాలి

మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: రాష్ట్రంలో దుర్మార్గపు పాలనను తరిమికొట్టాలని మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి తెలిపారు. సంజీవన్‌రావుపేట్‌లో మంగళవారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ పేరిట అధికారంలోకొచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడని అన్నారు. ప్రస్తుతం కేసీఆర్ అవినీతి ఊబిలో కూరుకుపోయాడని, అందువల్ల ప్రజలు ఆయనను నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రధాని మోదీ నాయకత్వాన్ని కీర్తిస్తున్నారని, సీఎం కేసీఆర్ మాత్రం విమర్శిస్తుండటం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ మారుతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు పత్తిరి రామకృష్ణ ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు



విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో కాటా

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదలలో ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

వెండి నాగాభరణం అందజేత



వెండి నాగాభరణం అందజేస్తున్న ఆలయ భజన బృందం సభ్యులు

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని శ్రీ సంగమేశ్వర మందిరంలో ఆలయ భజన బృందం 3.5 కేజీల వెండి నాగాభరణాన్ని మంగళవారం ఆలయ పూజారి మోహన్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందరం భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి



ఆర్ఐకి వినతి పత్రం అందజేస్తున్న ఎంపీపీ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): పెండింగ్ నిధులు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంపీపీ రవీందర్‌గౌడ్ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనింగ్, రిజిస్ట్రేషన్లకు సంబంధించి నిధులను విడుదల చేయడం లేదన్నారు. దీంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి మండలంలోని ఆయా గ్రామాలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు నారాగౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వర్ రావు



అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో నాగేశ్వర్ రావు

పటాన్‌చెరు టౌన్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు అంగన్‌వాడీలు మంగళవారం వెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ...2023 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అంగన్‌వాడీ సమస్యలు చర్చ జరగలేదన్నారు. టీచర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ధర్నాకు వెళ్లిన వారిలో రాధిక, రూప, కల్పన, శోబా, సరళ, ఇందిరా, లక్ష్మీ సురేఖ, విజయలక్ష్మి, గాయత్రి, ఇందిరా, అనిత పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఎంఎస్ రాష్ట్ర పబ్లిక్ సెక్టర్ ఇన్‌చార్జ్ రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం చలో హైదరాబాద్‌లో భాగంగా ఇందిరా పార్కు ధర్నాకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న పుష్ప నగేశ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ పుష్ప నగేశ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంజినీరింగ్ అధికారులతో వార్డు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాస్ నగర్ కాలనీలోని 13, 14వ బ్లాక్‌లలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బూరుగడ్డ నాగేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రావిఆకుపై సేవాలాల్ చిత్రం



రావిఆకుపై మలచిన సేవాలాల్ చిత్రం

నారాయణఖేడ్: పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు ఘన నివాలులర్పించారు. బంజారా గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి 15న దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. నారాయణఖేడ్ మండలం అనంతసాగర్‌కు చెందిన ప్రముఖ చిత్రకారుడు గుండు శివకుమార్ రావిఆకుపై ఇండియన్ ఆర్మీకి సెల్యూట్ చేస్తున్న చిత్రంతోపాటు 44రావి ఆకులపై సేవాలాల్ చిత్రాలను మలచి వారికి ఘన నివాళులు అర్పించారు.

సంక్షిప్త వార్తలు

◆ **14 మందికి కోవిడ్ టెస్టులు**

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం 14మందికి కోవిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చినట్లు వైద్య సిబ్బంది మనోహర్ తెలిపారు. అదేవిధంగా ఆర్టీపీసీఆర్ టెస్టులు 12 మందికి నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇప్పుడే పెట్టొద్దు లాస్టుకు ఐటమ్స్ తక్కువైతే పెట్టాలి

◆ **శ్రీశైలానికి తరలిన శివస్వాములు**

జిన్నారం(పటాన్‌చెరు): శివస్వాములు మంగళవారం శ్రీశైలానికి తరలివెళ్లారు. అనిల్‌గురుస్వామి ఆధ్వర్యంలో జిన్నారంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు ప్రభాకర్, శ్రీకాంత్, రాజుగౌడ్, ఫణిభూషణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

◆ **ఉచిత శిక్షణ**

సంగారెడ్డి టౌన్: ఖాక్ ఈ తైబ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్టు డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం అన్నారు. మంగళవారం సంగారెడ్డి లోని త్రినేత కాంప్లెక్స్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలరింగ్, డిజైనింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, హజార్, నజీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. .

◆ **అంకిత భావంతో చదవాలి**

మునిపల్లి(అందోల్): ప్రతి విద్యార్థి అంకిత భావంతో చదివినప్పుడే ఉన్నత పదవులు పొందుతారని అంతారం సర్పంచ్ శంకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దశరథ్, ఉపాధ్యాయులు సుధాకర్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సాబేర్ అలీ, ఉపాధ్యాయులు బాల్‌రాజ్ పాల్గొన్నారు.


◆ **ముగిసిన బ్రహ్మోత్సవాలు**

జహీరాబాద్ టౌన్: పస్తాపూర్ మహీంద్ర కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. పూర్ణహుతి, చక్రస్నానం, ద్వాదశ ప్రదక్షిణలు సాంప్రదాయ పద్ధతిలో తిరుమల నుంచి వచ్చిన దేవ బ్రాహ్మణులచే నిర్వహించారు. సోమవారం రాత్రి స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు.
భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షుడు సంగారెడ్డి, జీఎస్. నాయుడు పాల్గొన్నారు.

జాతర ఉత్సవాలకు ఆహ్వానం

పటాన్‌చెరు టౌన్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని 18న బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో జాతర మహోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తులసిరెడ్డి, ఈవో శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

తుర్కాపల్లిలో హాథ్‌సే హాథ్ జోడో యాత్ర



తుర్కాపల్లిలో ప్రచారం చేస్తున్న నగేష్ షెట్కార్

నారాయణఖేడ్: తుర్కాపల్లిలో మంగళవారం మాజీ జెడ్పీ ప్రణాళికా సంఘం సభ్యులు నగేష్ షెట్కార్ హాత్‌సేహాత్‌జోడో యాత్రను నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలు, హామీల విస్మరణ, ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ ఎండగట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ముఖ్య నాయకులు శ్రీనివాస్, తాహెర్ అలీ, సాయిలు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న గుడి నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: పాటి గ్రామంలో నూతనంగా చేపట్టిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రూ.10లక్షలు విరాళం అందించారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖుల సమక్షంలో ఎమ్మెల్యే నగదు అందజేశారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్‌లు భూపాల్ రెడ్డి, స్వామి గౌడ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కాలనీలో సీసీ రోడ్డు పనులు



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ శైలజా, జెడ్పీటీసీ మీనాక్షి

మునిపల్లి(అందోల్): ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సహకారంతో ప్రతి గ్రామంలోని కాలనీల్లో సీసీ రోడ్డు పనులు నిర్వహిస్తామని ఎంపీపీ శైలజా శివ శంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని తాటిపల్లి, అల్లాపూర్ గ్రామాల్లో ఎస్‌డీఎఫ్, ఎన్ఆర్‌జీఎస్ నిధులతో సుమారు రూ.40లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి సర్పంచ్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ నవాజ్‌రెడ్డి, ఎంపీటీసీ స్వప్న, అల్లాపూర్ సర్పంచ్ నాగరాణి, చీలపల్లి సర్పంచ్ వీరన్న పటేల్, అంతారం సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం మండల కమిటీ ఏకగ్రీవం

జోగిపేట(అందోల్): కురుమ సంఘం మండల, యూత్ కమిటీల ఎన్నిక మంగళవారం జోగిపేటలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం ఆవరణలో జరిగింది. ఎన్నికల కమిటీ చైర్మన్‌గా కురుమ సంఘం ఉపాధ్యక్షుడు జి.మల్లయ్య, ఎన్నికల కమిటీ అధికారి నవాబుగారి భూమయ్యల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మండల కమిటీని వారు ప్రకటించారు. అధ్యక్షుడిగా జి.సంగమేశ్వర్ (కన్‌సాన్‌పల్లి), ఉపాధ్యక్షుడిగా పి.మురళి (డాకూర్), కార్యదర్శిగా ఎం.గోపాల్ (నాదులాపూర్), సహాయ కార్యదర్శిగా పి.రాములు (రాంసాన్‌పల్లి), కోశాధికారిగా ఎం.కిష్టయ్య (చందంపేట) సలహాదారుడిగా వి.కుమార్ (సాయిబాన్‌పేట), కార్యనిర్వాహక సభ్యులుగా వి.వెంకటయ్య, పి.ప్రభాకర్, పి.నర్సింలు, పి.శివశంకర్, వి.ప్రభు, ఎం.అంజమ్మ, ఈ.అమృతలు ఎన్నికైె నట్లు ప్రకటించారు.

మండల యూత్ కమిటీ

అధ్యక్షుడిగా జి.రమేశ్ (తాడ్మన్నూర్), ఉపాధ్యక్షుడిగా ఆర్.మల్లేశం (ఎర్రారం), కార్యదర్శిగా ఎన్.అశోక్ (బ్రాహ్మణపల్లి), సహాయ కార్యదర్శిగా పి.విఠల్ (శేరి మల్లారెడ్డిపల్లి), సలహాదారుడిగా పి.మల్లేశం (మన్‌సాన్‌పల్లి)కార్యనిర్వాహక సభ్యులుగా కొత్తగొల్ల రమేశ్, చిన్నరాములు, ఎం.వెంకటేశం, జి.అశోక్, ఎం.క్రిష్ణలు ఎన్నికైె నట్లు ప్రకటించారు.

నిర్మాణ పనులను ప్రారంభించాలని వినతి



కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతూ కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కమ్యూనిటీకి చెందిన ప్రతినిధులు కమిషనర్ రాజేంద్రకుమార్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి రూ. 50లక్షల నిధులు మంజూరైన పనులు మాత్రం ప్రారంభం కాలేదన్నారు. ఈ పనులను ప్రారంభించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, వీరస్వామి, సంజీవ, లక్ష్మీనారాయణ, కుమార్, పవన్‌కళ్యాన్ పాల్గొన్నారు.


తడి, పొడి చెత్తపై అవగాహన



మాట్లాడుతున్న మెట్టు కుమార్ యాదవ్

పటాన్‌చెరు టౌన్: తడి, పొడి చెత్తను ఎలా వేరు చేయాలి, ఏ రంగు డబ్బాలో ఏ చెత్త వేయాలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ విద్యార్థులనుద్దేశించి చెప్పారు. మంగళవారం పట్టణంలోని చైతన్య హైస్కూల్‌లో విద్యార్థులకు హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్‌డబ్ల్యూ సర్కిల్ ఇన్‌చార్జ్ సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కార్పొరేటర్ మెట్టు కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తడి చెత్తను ఆకుపచ్చ రంగు బుట్టలో, పొడి చెత్తను నీలి రంగు బుట్టలో వేయాలని సూచించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వెయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సానిటేషన్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



మాట్లాడుతున్న ఆంజనేయులుగౌడ్

హత్నూర(సంగారెడ్డి): కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆవుల రాజిరెడ్డి ఆంజనేయులు గౌడ్‌లు అన్నారు. మంగళవారం హాత్ సే హాత్ జోడో అభియాన్‌లో భాగంగా హత్నూర మండలం శేర్ఖంపల్లి గ్రామ శివారులోని పలుగుమీద పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. కోడిపాక, నాగారం, షేర్ఖాన్ పల్లి, ఆఖ్వాంచ గూడ, గ్రామాల్లో కాంగ్రెస్ జెండాలను ఎగురవేశారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతు అధికారంలోకి వస్తే చేపట్టబోయే పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంఏ హకీమ్, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మండల అధ్యక్షుడు కిష్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్ అలీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, సత్యం, దౌల్తాబాద్ సర్పంచ్ కోన్యాల వెంకటేష్, నర్సపూర్, పార్టీ అధ్యక్షుడు మల్లేష్, సీనియర్ నాయకులు, శ్రీనివాస్ గుప్త, ఆంజనేయులు, నర్సింహారెడ్డి, నాగారం నర్సింలు, అల్తాఫ్, అజమత్ అలీ, ఎన్ఎస్‌యూఐ నాయకులు మణిదీప్, యువజన కాంగ్రెస్ నాయకులు సందీప్, ప్రసాద్, మల్లేష్ ముదిరాజ్, కృష్ణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



శంకర్‌రావును సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ర్యాంక్ ఎడ్జ్ అకాడమి డైరెక్టర్ ఎఎస్ఎస్ శంకర్ రావు అన్నారు. మంగళవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల ప్రభుత్వ మోడల్ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం భవ్య, చరిష్మాలను ఉన్నత విద్య చదివించేందుకు దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివే విద్యార్థులు ఎక్కువగా పేద కుటుంబానికి చెందిన వారే ఉంటారని తెలిపారు. అనంతరం పాఠశాల అధ్యాపకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.